# భయం

రచన;
శ్రీ ఈశ్వర్.

రాజయ్యను 'భయస్థుడు' అనీ అందరూ ఎగతాళి చేస్తూ ఉంటారు. అలా అని అతడు ఏమీ బక్కగా కూడా ఉండడు. కండలు తిరిగిన పహిల్వానులా ఉంటాడు...అతని గురించి తెలియనివాళ్లు క్రొత్తలో... అతని వాలకం చూచి కొద్దిగా జాగ్రత్తపడినా...అసహజ మేమీ లేదు_

అతడు పనిజేస్తున్న తహశీల్దారుగారి, ఇంట్లో పనిమనిషి దగ్గరనుండి తహసీల్దారు_చిన్నకొడుకు వరకూ... ఆ ఇంటికివచ్చి పోయేవాళ్లు...అందరూ అతన్ని వెక్కిరించేవాళ్ళే...

కారణాలు కూడా లేకపోలేదు. గట్టిగా పక్క 'ఛే' మన్నా...తహశీల్దారుగారి కొడుకును, 'స్కూలు'కు తీసుకుపోతున్నప్పుడు, ఆ 'టౌను'లో అడపాదడపా తిరిగే కార్లలో ఒక్కటి... వెనుక నుంచి తుర్రుమన్నా... దీపావళి 'టపాకాయ' 'ఢాం!' మన్నా గంతులు వేయడం రాజయ్యకు పరిపాటయింది...ఆ సంఘటనలు జరిగిపోయాక 'తను అనవసరంగా' భయపడ్డాను.. ఇకమీదట ధైర్యంగా ఉండాలని...' అనుకుంటూ... ఉండేవాడు మళ్ళా మామూలే...!

కొందరు బలహీనులు పిరికివాళ్ళుగా కనబడుతూ... ధైర్యమైన పనులు చేస్తూ ఉంటారు...కొందరు 'బలశాలురు'గా కనబడుతూ చిన్నపిల్లలకంటె అన్యాయంగా వ్యవహరిస్తారు. ప్రకృతి వైపరీత్యమే అని సాధారణంగా అనుకోవాల్సిందే... ..

అంతవరకూ 'రాజయ్య'సహించాడే కాని ఎదురింట్లో_నీళ్ళు తెచ్చే 'మల్లి' కూడా తనను అలాగే భావించేటప్పటికి చెప్పలేనంత 'రోష మొచ్చింది' అతనిలో... 'మల్లి' తరచుగా_తహశీల్దారు గారి ఇంట్లో ఉన్న 'పంపు' లోని నీళ్ళకై రావడం పరిపాటి...'మల్లి' వంపు సొంపులను చూసినప్పుడు రాజయ్యకు తెలుగు సినిమాల్లో 'హీరో'లా ఒక 'ఫోజు' ఇవ్వడానికి ప్రయత్నించేవాడు 'మల్లి' ప్రేమిస్తుందో లేదో తెలియదు కాని రాజయ్యను, అప్పుడప్పుడు వెక్కిరిస్తూ ఎగతాళి చేస్తూ ఉండేది...

రాజయ్య అమాయ్యత్వం ఒక విధంగా...మల్లిని ఆకర్షించదనే చెప్పవచ్చు......

దగ్గరలో ఎవరూ లేని సమయం చూసి...ఒక రోజు రాజయ్య ధైర్యంగా మల్లిని అడిగాడు 'మల్లీ!...ఇద్దరం, కలిసి సినిమాకు వెళ్దామా?' అని...

'ఇద్దరమే! ఏ ఆటకండి!' అంది విచిత్రంగా మల్లి!... 'ఏ ఆటకేమిటి! రాత్రి ఆటకే' అన్నాడు రాజయ్య!... రాజయ్య! అదో పెద్ద ప్రశ్న అన్నట్లు!...

'రాత్రి ఆటకే! అవ్వ! పగలే నువ్వు ఒంటిగా తిరిగి ఏడవ్వు అందులో రాత్రి నన్ను_తీసుకొని సినిమాకా? అంత ధైర్యముందీ! ఇక్కడ కూడా దెబ్బతీసింది. మల్లి......

'ఏమి టేవ్! నెత్తిమీద మొట్టగల్ను! అలా కూశావంటే రత్నమను ఎవడినన్నా సరే రాత్రిపూట స్మశానానికి...కూడా ఒంటిగా వెళ్ళగలను ఛాలంజి' మీసం మెలేశాడు రాజయ్య రోషంతో......

...ఆ...! అయితే స్మశానా కిందుకు దెయ్యాలు పట్టుకోగలవు...రాత్రిపూట ఒక్కడివే మా వెంకటపాలానికి వెళ్ళి...రా! ఏపాటి ధైర్యం ఉందో చూద్దాం!' అంటూ ఓరవా చూచి చకచకా నడిచి వెళ్ళిపోయింది. మల్లి......

'చూడు చూడు వచ్చే శనివారం ఎల్లి...పెళ్లి సంగతి కూడా తేల్చేసి ఆదివారం ప్రొద్దుపొడిచేటప్పటికి రాకపోతే' లోలోపల గొణుక్కునోడు రాజయ్య...ఆ శనివారం రానేవచ్చింది...'పర్మిషను'కోసం తహసీల్దారుగారిని అడిగినప్పుడు రాజయ్య సాహసానికి ఆయన సేగాక ఆ ఇంట్లో వాళ్ళంతా (మల్లికూడా) ఆశ్చర్యపడ్డారు. ఎందుకన్నా మంచిదని తహసీల్దారుగారు ఒక 'దుడ్డు కర్రను' రాజయ్యకు తోడుగా ఇచ్చిపంపారు.

రాజయ్య బయలుదేరాడు. రాత్రి పదిగంటలకు, టౌను దగ్గరనుండి. వెంకపాలానికి షుమారు నాలుగు మైళ్ళు దూరం ఉంటుంది. పండుగకు కోతలకుగాను ఎవరైనా మధ్య - మధ్య గుంపులు గుంపులుగా వస్తూపోతూ . ఉంటారని రాజయ్య ఆశ: అందుకనే అంత ధైర్యం చేశాడు...చేతిలో దుడ్డుకర్ర దానికి తగిలించిన చిల్లర సామానుల మూట తప్ప ఇంకా తోడేమీ కనబడలేదు రాజయ్యకు......

టౌనుదాటి మూడు ఫర్లాంగురాళ్ళు దాటాడు ప్రక్కన చెట్లు దూరంగా మైదానాలు చెరువుల్లో కప్పల బెకబెకలు రాజయ్యమీద అప్పుడే ప్రభావం చూప సాగాయి. చందమామ రాజయ్య అవస్థచూస్తూ దొంగ-పోలీసులను ఏడిపించినట్లుగా మబ్బులమధ్య మధ్య మధ్య దాక్కుంటూ చీకటి వెలుగులతో ఆడుకొంటున్నాడు. రాజయ్యకు దడలాంటిది మొదలైంది 'ఛ...ఛ దాని-మాటకు రోషం వచ్చి యెదవపని పెట్టుకున్నాను. అది లేకపోతే ఈ ప్రపంచకంలో ఎవరూ లేరేటి' అంటూ విసుక్కోవడం మొదలు పెట్టాడు...'మళ్ళీ' ఇంకెంతలే వచ్చేశాం!' అంటూ ..ధైర్యం తెచ్చుకోవడం ఇలా నడుచుకొంటు పోసాగాడు-'దారిలో ఇంకేమీ - జరగ కూడదు' దేవుడా అంటూ మొక్కుకుంటూకూని రాగాలు తీయసాగాడు చంద్రుడు పూర్తిగా మబ్బుల చాటున దాక్కున్నట్లున్నాడు చీకటి రోడ్లుప్రక్క చెట్లు... దయ్యాలు జుట్టు విరబోసుకున్నట్లు కనబడ సాగాయి. రాజయ్య దిగులుతో నడక జోరు హెచ్చించాడు...

దూరంగా నున్న పాట వినవస్తూ వుంది. 'నీకైన పడు చున్నదోయ్ నా రాజా! నీకే'...రాజయ్య గుండెలో రాయిపడ్డది...

దాసులేమో...అనుకున్నాడు 'దొంగలు' కాకూడదా...అంది. మనసు చలిగాలిలో కూడా చెమట పట్టింది రాజయ్యకు...

ఎందుకైనా మంచిదని - ఆలోచించి జాగ్రత్తగా దగ్గర్లోని ఒక మర్రి చెట్టెక్కి కూర్చున్నాడు రాజయ్య... చేతిలోని గడ్డుకర్ర గట్టిగా పట్టుకొని :

గుంపు దగ్గరగా చాలా దగ్గర గావచ్చింది. ఆ చెట్టు క్రిందే ఆగినట్లు శబ్దం, గుండె ఆగిపోయినంత పనైంది. రాజయ్యకు...' ఎంత దూరమే టోయ్! 'ఇక్కడే పంచుకుందాం!మనకేం భయం! ఈ రాతి వేల...ఎవడొస్తాడ్లే' వగైరా మాటలు వస్తున్నాయి. ఏదో మూట విప్పిన చప్పుడు 'ఘల్లు...ఘల్లు' చెట్టుకొమ్మలు కాస్త తొలగించి చూశాడు రాజయ్య. వాళ్ళు వెలిగించిన అగ్గిపుల్ల - వెలుగు మసక మసకగా కనబడింది. చీకటి చెట్టు మీద కొమ్మ క్రిందుగా ఏమిటీ జర...జర శద్దం కాలు-పట్టు జారింది. రాజయ్యకు...

'అమ్మోయ్!' భయంకరంగా అరుస్తూ కర్రెతో సహా ఆ గుంపు మీదే పడ్డాడు...

'దెయ్యం రోయ్ దెయ్యం' 'అరుచుకుంటూ గుంపంతా' పరుగు తీశారు. రాజయ్య కళ్ళుతెరిచి చూశాడు పెద్ద దెబ్బేమీ తగల్లేదు. ఆదరా బాదరాగా చుట్టుప్రక్కల చేత్తో తడిమాడు గల గల మని డబ్బు శబ్దం ఇంకా ఏవో'...

మెరపులా లేచి ఆ మూటపట్టుకొని అలాగే పరుగు తీశాడు వెంకట పాలెం వైపుకు : తన ధైర్యానికి తనకే ఆశ్చర్యం కలిగింది. ఇంకేముంది వెంకట పాలెం వచ్చేసింది. ఇంకో రెండు ఫర్లాంగులు దాటితే వూరు వచ్చేస్తుంది. అలుపు తీర్చుకొంటూ ఒగుర్చుకొంటూ నడవ సాగాడు రాజయ్య! అలసిపోయిన రాజయ్యకు ఎదురుగా చూస్తున్న దృశ్యం చూడగానే - మతిపోయినట్లయింది. ఇనస్పెక్టరు పోలీసులు ఏదో మాట్లాడుకొంటూ ఎదురుగా వస్తున్నారు. మసగ-మసగ్గా తెల్లవారుతూ ఉంది. రాజయ్య చేతులు వణక సాగాయి వాళ్లు దగ్గరగా వచ్చేశారు...

'ఆ ఇనస్పెక్టరు... వెకిలిగా నవ్వుతూ 'ఏమిటోయ్-ఆ...మూట!' అన్నాడు అంత...మూట అక్కడే వదిలి మళ్ళా పరుగు లంకించు కొన్నాడు... రాజయ్య వెనుక వాళ్ల కేకలు వినిపించు కోకుండా! పది నిమిషాలలో వెంకట పాలెంలోకి వచ్చి పడ్డాడు .

ఆ...తర్వాత రెండురోజులకు తెలిసిన సంగతి విని మంచంమీద కూలబడ్డాడు ..

'సందుగ'కు కొంతమంది పోలీసు వేషాలు వేసి 'టౌను'కు వెళ్తూంటే...దారిలో ఒక దొంగ 'నిజం' అని భ్రమ పడి ఒక డబ్బు మూట వాళ్ళముందు పడేసి వెంకట పాలెం వైపు పారిపోయాడని'.. అందరూ చెప్పుకొన్నారు.

'డబ్బుమూట పోయిందని జ్వరం పట్టాడో లేక సామాన్లమూట పోయిందట...జ్వర పడ్డాడో మాత్రం తెలియలేదు......

